నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# మహబూబాబాద్

సోమవారం 30 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 30, 2023 | MAHABUBABAD | పేజీలు PAGES : 12



చిన్నగూడూరు : పార్టీలో చేరిన అందనాలపాడు గ్రామస్తులకు కండువా కప్పుతున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

8లో

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ ఖతమే..

- మళ్లీ పాత కథే అవుతుంది.
- రాత్రిపూట టార్చిలైట్లు పట్టుకొని బావుల కాడికి పోయే రోజులొస్తయి..
- పనిచేసే ప్రభుత్వానికే మళ్లీ పట్టం కట్టాలి.. ఎమ్మెల్యే రెడ్యానాయక్



తొర్రూరులో నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి దయాకర్‌రావు

## కలిసికట్టుగా పని చేయండి

### బీఆర్ఎస్‌ను గెలిపించండి

- తొర్రూరును అభివృద్ధి చేసింది మనమే..
- కార్యకర్తల కష్టసుఖాల్లో తోడుంటా..
- మనం చేసిన మంచి వివరించి ఓట్లు అడగండి..
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- వివిధ గ్రామాల ముఖ్యనేతలతో ఆత్మీయ సమ్మేళనం

8




అందరూ కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్ గెలిపించాలని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దయాకర్‌రావు పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఎల్‌వైఆర్ గార్డెన్ ఆవరణలో ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల ముఖ్య కార్యకర్తలు, నాయకులతో ఆయన గ్రామాల వారీగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై వారికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా మనం చేసిన అభివృద్ధే కనిపిస్తున్నదని, చేసిన మంచిని ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించాలన్నారు. ఇప్పటిదాకా గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించానని, ఇక కార్యకర్తల బాగోగులు చూస్తామని హామీ ఇచ్చారు. మన మధ్య బేధాభిప్రాయాలు ఉంటే పక్కన పెట్టి, కలిసికట్టుగా పని చేద్దామని మంత్రి కార్యకర్తలకు ఉద్బోధించారు.

*- తొర్రూరు, అక్టోబర్ 29*

## ఆశీర్వదించండి.. పాలేరుగా సేవ చేస్తా..

'మళ్లీ ఆశీర్వదించండి.. మీ పెద్ద పాలేరుగా పనిచేస్తా' అంటూ బీఆర్ఎస్ మహబూబాబాద్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఓట్లు అభ్యర్థించారు. 'ఇంటి ముందు అభ్యర్థి- కంటి ముందు అభివృద్ధి' అనే నినాదంతో ఆదివారం ఆయన మండలంలోని వావిలాల గ్రామంలో ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. రాజ్యతండా, బోటిమీదితండా, నర్సింహులగూడెం, కాస్యతండా, హేమ్లతండా గ్రామపంచాయతీలతోపాటు శివారుతండాల్లో ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలుకరిస్తూ తనను ఆశీర్వదించాలని కోరారు. ఆయా గ్రామాలు, తండాల్లోని మహిళలు శంకర్‌నాయక్‌కు తిలకం దిద్ది, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని నమ్మితే భవిష్యత్‌లో గోస పడుతామని, కర్ణాటక రాష్ట్రంలోని పరిస్థితే ఇక్కడా వస్తుందన్నారు. ఒక్కసారి ప్రజలు ఆలోచించి, అభివృద్ధి చేసిన పార్టీకే పట్టం కట్టాలని కోరారు.

*- నెల్లికుదురు, అక్టోబర్ 29*

### ఆలోచించండి...అభివృద్ధికి పట్టం కట్టండి

- మోసపోతే గోస పడుతం.. కాంగ్రెస్‌ను నమ్మితే కర్ణాటక పరిస్థితే..
- 3 గంటల కరెంట్ చాలన్న కాంగ్రెస్ కావాలా?.. 24 గంటలిస్తున్న బీఆర్ఎస్ కావాలా?
- ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలి
- వావిలాలలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఇంటింటా ప్రచారం ప్రారంభం
- తిలకం దిద్ది స్వాగతం పలికిన గ్రామస్తులు

8



నెల్లికుదురు మండలం వావిలాలలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు తిలకం దిద్ది హారతి పడుతున్న మహిళ

## జిల్లా సమన్వయ కర్తలు వీరే..



మాజీ ఎంపీ సీతారాంనాయక్



నూకల నరేశ్‌రెడ్డి

- మాజీ ఎంపీ సీతారాంనాయక్, నరేశ్‌రెడ్డి నియామకం
- ఇప్పటికే ఇన్‌చార్జిగా మంత్రి సత్యవతి సుడిగాలి పర్యటనలు
- గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ అడుగులు

2

## బీసీలకు మొండి చేయి

- మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ
- వెనుకబడిన వర్గాలకు మళ్లీ అన్యాయం
- ఈ సారి ఎక్కువ సీట్లు ఇస్తామని ప్రకటనలు
- ఉమ్మడి జిల్లాలో ఈ వర్గానికి ఒక్కటే సీటు
- 2018 ఎన్నికల్లో మూడు స్థానాల్లో చాన్స్
- కాంగ్రెస్‌పై మండిపడుతున్న బీసీ వర్గాలు

IV